తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
6 మార్చి 2026
పేజీలు - 8



# నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

- **కోటపల్లిలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్మాణ పనుల పరిశీలన**
- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 5 (జనంసాక్షి) :** జిల్లాలో చేపట్టిన అభివృద్ధి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ మండలంలో చేపట్టిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వం విద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో భాగంగా చేపట్టిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. మండలంలోని సోమనపల్లి గ్రామంలో ప్రభుత్వం 200 కోట్ల రూపాయల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల స్థలాన్ని చెన్నూరు మండల తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి సందర్శించారు. పాఠశాలకు నిర్మాణానికి సంబంధించి పనులను త్వరగా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను సందర్శించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టి పనులు కొనసాగిస్తుందని, ఈ క్రమంలో గుత్తేదారుల సమన్వయంతో పనులు త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ, పెండింగ్ పనులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులలో పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను మిగతా 8లో..



# మెరుగైన వైద్య చికిత్స అందించాలి

- **విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**
- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**ములుగు బ్యూరో,మార్చి05(జనం సాక్షి):** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.వైద్య అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అత్యవసర పరీక్ష గది, వృద్ధాప్య వార్డు, పెడియాట్రిక్ వార్డు,ల్యాబొరేటరీ లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలోని ఎన్ని విభాగాలు ఉన్నాయని,ఎంత మంది డాక్టర్ లు ఉన్నారని, ఎంత మంది సిబ్బంది ఉన్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రతిరోజు సగటున ఎంతమంది ఇన్ పేషెంట్ గా అడ్మిట్ అవుతున్నారని తెలుసు కున్నారు. ఆసుపత్రిలో ఉన్న వార్డు లను కలియ తిరిగారు.ఇన్ పేషెంట్ తో కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారా, మంచి ఆహారం పెడుతున్నారా అని ఆరా తీశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు.అవసరమైన ఔషధాలు అన్ని అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు.గడువు ముగిసిన మందులను చెక్ చేయాలన్నారు. పేషెంట్లకు మందులు ఇచ్చే ముందు ఒకటికి రెండుసార్లు చెక్ చేయాలని సూచించారు. మిగతా 8లో..

# పట్టణ వాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలి



**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ బ్యూరో,మార్చ్5(జనం సాక్షి) :** పట్టణ వాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం ఉదయం నిర్మల్ పట్టణంలోని బుధవార్ పెట్ 38 వ వార్డులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా పర్యటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పలు వీధుల గుండా తిరుగుతూ, రోజువారీగా సాగుతున్న పారిశుద్ధ్య పనులు, త్రాగునీటి వసతి, తదితర సౌకర్యాలు ఎలా ఉన్నాయో స్వయంగా పరిశీలించారు.స్థానికులతో మాట్లాడుతూ వారికి రోజు తాగునీరు అందుతుందో లేదో,పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారో లేదో వారిని అడిగి తెలుసుకున్నారు.వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయేమో అని అడిగారు.ఇండ్లలో తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి,చెత్త వాహనాలకు అందివ్వాలని పేర్కొన్నారు. చెత్తను బయట పారివేయరాదని సూచించారు.ఎవరికైనా సమస్యలు కలిగితే వెంటనే అధికారుల,కౌన్సిలర్ దృష్టికి తీసుకురావాలని అన్నారు.అధికారులతో మాట్లాడుతూ, ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ మెరుగైన మౌలిక వసతులను కల్పించాలని తెలిపారు.ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లు దృష్టికి వస్తే వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని అన్నారు.వేసవికాలం ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతిరోజు తప్పనిసరిగా చెత్త వాహనాలను అన్ని వీధులలోకి మిగతా 8లో..

# కొత్తకొండ ఎల్లమ్మ వాగులో ఇసుక దోపిడీ

- **జోరుగా అక్రమ ఇసుక రవాణా**
- **అధికారుల మౌనం అనుమానాస్పదం**



**భీమదేవరపల్లి:మార్చి 05 (జనం సాక్షి) :** మండలంలోని కొత్తకొండ గ్రామ శివారులో ఉన్న ఎల్లమ్మ వాగు అక్రమ ఇసుక రవాణాకు కేంద్రబిందువుగా మారింది. రాత్రింబవళ్లు ట్రాక్టర్లు,టిప్పర్లు గర్జిస్తున్నప్పటికీ సంబంధిత అధికారుల స్పందన మాత్రం కనిపించకపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది. ఒకవైపు అధికారులు నిబంధనలు పాటించాలంటూ ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ వాటిని అమలు చేయడంలో మాత్రం నిర్లక్ష్యం కనిపిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తుల కథనం ప్రకారం ప్రతిరోజూ వాగు నుంచి భారీ స్థాయిలో ఇసుకను తరలిస్తున్నారు. అనుమతులు లేకుండా నిబంధనలు పట్టించుకోకుండా జరుగుతున్న ఈ దోపిడీ కారణంగా వాగు పరిసరాల్లో గుంతలు పెరిగిపోతున్నాయి.దీంతో భూగర్భ జలాలు తగ్గిపోతాయని, పంటభూములు ప్రమాదంలో పడతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### మామూలు మత్తులో అధికారులా?

ఇసుక రవాణా విషయమై రెవెన్యూ, పోలీసు,మైనింగ్ శాఖల అధికారులు కనీసం ఒకసారి అయినా పరిశీలనకు రావాల్సి ఉన్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది.స్థానికులు మామూలు మత్తులోనే అధికారులు కళు ్లమూస్తున్నారనే ఆరోపణలు గుప్పిస్తున్నారు.రాత్రివేళల్లో వాహనాలు వరుసగా తిరుగుతున్నా చెక్‌పోస్టులు మాత్రం నిశ్శబ్దంగా ఉండటం అనుమానాలకు బలం చేకూరుస్తోంది.

### పర్యావరణానికి ముప్పు

అక్రమ ఇసుక తవ్వకాల వల్ల వాగు లోతు పెరిగి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి.వేసవిలో తాగునీటి సమస్య తీవ్రం అవుతుందని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పశువులకు నీరు లేక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని గ్రామ పెద్దలు చెబుతున్నారు.

### చర్యలు ఎప్పుడూ?

గ్రామ ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేదని వాపోతున్నారు.సంబంధిత అధికారులు తక్షణమే ఎల్లమ్మ వాగులో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై దర్యాప్తు చేపట్టి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంఘం జాక్ స్టేట్ కో చైర్మన్‌గా తోట హరీష్



**వరంగల్ ఈస్ట్, మార్చి 05 ( జనం సాక్షి)** తెలంగాణ ఉద్యమకారుల సమావేశం ఈరోజు హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగింది ఈ సమావేశం తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డా,,పిడమర్తి రవి అధ్యక్షులు సమావేశం జరిగింది .సమావేశాన్ని ఉద్దేశించి పిలమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం పని చేసిన ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వాలని,అలాగే ప్రతినెల పింఛన్, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నూతన కమిటీ చైర్మన్ గా డా,,చిర్ర రాజు గౌడ్ (కే.యూ) కో – చైర్మన్ గా తోట హరీష్ గారిని ఏకగ్రీవంగా ప్రకటించారు,రాష్ట్ర అధ్యక్షులుగా ఎండల ప్రదీప్ (టి.యూ),కన్వీనర్ గా యం.డి రహీమ్ (ఓ.యూ) గార్లను ఏకగ్రీవంగా పెరమర్తి రవి ప్రకటించడం జరిగింది, అదే విధంగా కార్మిక సంఘం, మహిళా సంఘం, గోబ్యాక్ మార్వాడిసంఘంరాష్ట్రకమిటీలనుప్రకటించడం జరిగింది.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు



**కేసముద్రం,మార్చి 5(జనం సాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆషాడే సందర్భంగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియుఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశాలు గత 20 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తూ,ప్రజారోగ్య వ్యవస్థకు ఆశ వర్కర్లే వెన్నుముక అని అన్నారు.ఆశా వర్కర్ల సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత,స్థిర కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని,20 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని,పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశ అనంతరం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు (అనుబంధం)మండల నూతన కమిటీని ఎన్నుకోవడమైనది. అధ్యక్షురాలు కొండేటి విజయ,కార్యదర్శి పందుల ఉపేంద్ర,కోశాధికారి దారం సుజాత,ఉపాధ్యక్షులు గద్దల కోమల,ముకిడి సుజాత,సహాయ కార్యదర్శిలు కాలే పాక అలీమా,పంజాల అమృత, దయ్యాల పుష్ప లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా స్వరూప,అనిత,నాగమణి సరిత,సువర్ణ,శారద,జ్యోతి,అలిమ,లావణ్య, మల్లీశ్వరి,దేవేంద్ర,సునీత,జ్యోతి,శిరీష,స్పందన, పద్మ లను ఎన్నుకోవడం జరిగింది.

## మంత్రి దంపతుల వివాహ వార్షికోత్సవ పూజలు

**కాళేశ్వరం , మార్చ్ 06 , ( జనం సాక్షి)** దక్షిణ కాశీగా పేరుగాంచిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు దేవదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కాళేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా, అనంతరం శుభానంద పార్వతీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థాన పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య దంపతులకు ఆశీర్వచనాలు అందించారు.పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను సాదరంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మణ్ , ఆలయ మాజీ డైరెక్టర్ లు మెంగాని అశోక్, గందేసిరి సత్యనారాయణ, సుంకరి సీతయ్య, మాజీ సర్పంచ్ బందెల సత్యమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవెల్లి నాగరాజు, మాచర్ల బ్రదర్స్ అరుణ్ , కిరణ్ , గంధసిరి మధుసూదన్, దూది వెంకటస్వామి, అరెవెల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.




# డ్రోన్‌లతో పంటల సాగు సులభం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**



**హనుమకొండ ప్రతినిధి మార్చి 5 (జనం సాక్షి)** :పంటల సాగులో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని, ముఖ్యంగా వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సూచించారు. పంటల సాగులో డ్రోన్లు ఉపయోగపడతాయని, వాటిని రైతులు వినియోగించుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సూచించారు. గురువారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో నాబార్డ్ పథకం కింద వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు రైతు సేవా సహకార సొసైటీ (నందనం)కు డ్రోన్లను కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా రైతు సేవా సహకార సొసైటీ( నందనం), పిఎసిఎస్ నర్సంపేట, పిఎసిఎస్ నెల్లికుదురు లకు అందించే మూడు డ్రోన్లకు సంబంధించిన వివరాలను వ్యోమిక్ డ్రోన్స్ సంస్థ ప్రతినిధులు హనుమ, జగదీష్ జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఒక డ్రోన్ ఎన్ని ఎకరాలలో స్ప్రే చేయగలదు, రైతులకు ఎలా ఉపయోగపడుతుంది, డ్రోన్ పైలెట్లకు శిక్షణ ఇచ్చారా అని తదితర వివరాలను కలెక్టర్ అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డ్రోన్ల ద్వారా ఎరువులు, పురుగుమందులు సమర్థవంతంగా పిచికారీ చేయడంతో పాటు సమయం, ఖర్చు తగ్గుతాయని రైతులు ఈ సాంకేతికతను విస్తృతంగా వినియోగించు కోవాలని తెలిపారు.డ్రోన్లను వినియోగించుకొని పంటల ఉత్పత్తిని సాధించాలన్నారు. అదేవిధంగా రైతు సేవా సహకార సొసైటీ ( నందనం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రూరల్ మార్ట్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. మార్ట్ లో విక్రయానికి సిద్ధంగా ఉన్న వివిధ రకాల వస్తువులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ రూరల్ మార్ట్ నిర్వహణ చాలా బాగుందని, ఇలాగే కొనసాగించాలని అన్నారు. రూరల్ మార్ట్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ మాజీ చైర్మన్ మార్నింగ్ రవీందర్ రావు, నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి చంద్రశేఖర్, వరంగల్ అధికారి చైతన్య, హనుమకొండ, వరంగల్ జిల్లాల డిసిఓలు సంజీవరెడ్డి, నీరజ, హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ఏడిఏ ఆదిరెడ్డి, సహకార శాఖ ఏరియా అధికారి జగన్మోహన్ రావు, సర్పంచులు రఘు వంశీ, రాజు, తదితరులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# చెనగ పంటపై రైతులకు అవగాహన



**నెరడిగొండ మార్చి5(జనంసాక్షి):** మండలంలోని కుమారి గ్రామంలో గురువారం రోజున వ్యవసాయ శాఖ అధి, కారులు రైతుల పొలాలను సందర్శించి చెనగ పంట సాగుపై అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లసమన్న ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో రైతులతో నేరుగా మాట్లాడి పంట సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ దాస్ సైయింటిస్టు ఏఆర్ఎస్ ఆదిలాబాద్, మండల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణవేణి మాట్లాడుతూ చెనగ పంటలో పురుగు నివారణ,ఎరువుల వినియోగం,నీటి నిర్వహణ వంటి అంశాలపై రైతులకు సూచనలు ఇచ్చారు.పంట ఆరోగ్యంగా పెరిగేలా సమయానికి పిచికారీ చేయడం,తగిన ఎరువులు వాడడం ద్వారా మంచి దిగుబడి సాధించవచ్చని తెలిపారు.రైతులు తమ పొలాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు వివరించగా,వాటికి తగిన పరిష్కార మార్గాలను తెలియజేశారు.చెనగ పంటలో వ్యాధులు, పురుగులునివారించేందుకు వ్యవసాయ శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించాలని సూచిస్తూ,రైతులకు చెనగ పంటపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు ఏఈఓ సాయికీర్తన నాయకులు గడ్డం భీంరెడ్డీ అగ్గిమల్ల లసమన్న రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కల్కి సహస్ర కలశ సంపూర్ణ క్షీర పాదుకాభిషేకం




- **ఈనెల 7న కల్కి భగవాన్ జన్మదిన వేడుకలు**
- **శ్రీ కల్కి సేవా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం**

**వరంగల్ బ్యూరో, మార్చి 05( జనం సాక్షి** శ్రీ కల్కి భగవాన్ జన్మదినం సందర్భంగా శ్రీ కల్కి సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 7న వరంగల్ నగరంలోని శ్రీ వేంకటేశ్వర కన్వెన్షన్ అండ్ గార్డెన్ లో శ్రీ పరంజ్యోతి కల్కి సహస్ర కలశ సంపూర్ణ క్షీర పాదు కాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు నిర్వాహకులు జొన్నల రాజు జి, జొన్నల సోమేశ్వర్, మహేష్ జి, గోల్డ్ రాజ్ జీ, నరేష్ జి, రంజిత్ జి తెలిపారు. ఈమె ఎవరో ఒక వారు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాల వరకు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గణపతి పూజ, సహస్ర కలశ స్థాపన, పాదుకాభిషేక మహోత్సవం, విశేష లడ్డు పూజ, కల్కి అనుగ్రహం కోసం ప్రత్యేక అర్చన, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ, భక్తులకు అన్న ప్రసాద వితరణ మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ దివ్య కథను దర్శించి భగవంతుని కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

# హిందూ యువకులపై పెట్టిన కేసులు ఎత్తివెయ్యాలి

### అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



**కాటారం (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం అంబేద్కర్ చౌరస్తాలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుక సందర్భంగా హిందూ యువకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని భారతీయ జనతా పార్టీ కాటారం మండల శాఖ అధ్యక్షుడు పాగె రంజిత్ డిమాండ్ చేశారు. గురువారం కాటారం మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ గత నెల 19 న కాటారం మండల కేంద్రంలో శివాజీ జయంతి నిర్వహించిన ముగ్గురు హిందూ యువకుల పై నమోదు అయినా కేసును తొలగించాలి పేర్కొన్నారు. కేసు నమోదు అయిన ముగ్గురు యువకులకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. పార్టీలకు అతీతంగా నిర్వహించిన శివాజీ జయంతి ఉత్సవాలను నిర్వహించిన వారిపై పోలీసులు పెట్టిన సూమోటా కేసును వెంటనే ఎత్తి వేయాలని, ప్రజా పాలన అంటే కేసులు పెట్టడమేనా అని ఎద్దేవా చేశారు. హిందువులు, శివాజీ అభిమానులు ప్రజలు అన్నీ గమనిస్తున్నారని కేసులకు ఎవరు భయపడరని ఎంత అణిచి వేస్తె అంత పైకి హిందుత్వం లేస్తుందని ప్రజలు అనే గమనిస్తున్నారని తెలిపారు. మిగతా వాళ్ళు నిర్వహించిన జయంతి, వర్ధంతి నిర్వహించిన వారిపై కేసులు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. కేసులను రద్దు చేయని పక్షం లో శివాజీ ఉత్సవ సమితి, ప్రజలు, యువత మద్దతుతో త్వరలో కాటారం బంద్‌కి పిలుపునిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు మహా ముత్తారం మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణ చందర్, దుర్గం తిరుపతి, బొమ్మన భాస్కర్ రెడ్డి, మహ్మద్ రఫీ, కన్నబోయిన ఐలయ్య యాదవ్, జిల్లెల్ల శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శులు బొంతల రవీందర్ ముదిరాజ్, గోగుల రాజేష్, మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్,నాయకులు నితిన్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి యువకుడి దుర్మరణం

### మాధవ నగర్ శివారులో చోటు చేసుకున్న సంఘటన



**చెన్నారావుపేట, మార్చి 5 (జనంసాక్షి):** బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొని యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని ఎల్లాయగూడెం గ్రామ శివారులోని మాధవ నగర్ కాలనీ వద్ద గురువారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం... మహబూబాబాద్ జిల్లా గూడూరుకు చెందిన పిట్టల సారంగం కుమారుడు పిట్టల అరవింద్ (22) అనే యువకుడు బుధవారం సాయంత్రం తనకు తెలిసిన మంగి సారంగంకు చెందిన టీవీఎస్ రైడర్ టిజి డిటిఆర్ 4397 నెంబర్ గల ద్విచక్ర వాహనాన్ని తీసుకొని చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామంలో తమకు దగ్గరి బంధువైన పుల్లమ్మ ఐదవ రోజు కార్యక్రమం ఉండడంతో హాజరయ్యాడు. ఆ కార్యక్రమాన్ని చూసుకొని బంధువులతో మాట్లాడి తిరిగి రాత్రి 8:30 గంటల ప్రాంతంలో అదే ద్విచక్ర వాహనంపై గూడూరుకు బయలుదేరాడు. మాధవ నగర్ దాటగానే మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదవశాత్తు చెట్టును ఢీ కొట్టి పక్కనే ఉన్న మొక్కజొన్న చేనులో పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. ఉదయం అటువైపుగా వెళ్లిన స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా కానిస్టేబుల్ యాకన్న సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్థానికుల సహాయంతో 108 వాహనంలో నర్సంపేటకు తరలించారు. మృతుడి తండ్రి పిట్టల సారంగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

## భక్తుల ముంగిట్లోకి భద్రాద్రి తలంబ్రాలు



**బెల్లంపల్లి, మార్చ్ 5, (జనంసాక్షి):** భక్తుల ముంగిట్లో భద్రాద్రి తలంబ్రాలు అందుబాటులోకి తెస్తున్నట్లు బెల్లంపల్లి సబ్ డివిజన్ పోస్టల్ అధికారి విక్రమ్ తెలిపారు. భద్రాద్రి సీతా రామచంద్ర స్వామి కళ్యాణ తలంబ్రాలను తపాలా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని శ్రీ శ్రీరామ భక్తులకు గృహద్వారాల వద్దకు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 27న భద్రాద్రిలో నిర్వహించే శ్రీ రామ నవమి మహోత్సవం సందర్భంగా భద్రాద్రిలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్స వంలోని పవిత్ర తలంబ్రాలు, ప్రసాదాన్ని రాష్ట్రంలోని అన్ని తపాలా కార్యాలయం ద్వారా భక్తుల ఇంటిలోకే నేరుగా పంపిణీ చేసే ప్రత్యేక సేవలను తపాలా శాఖ అందిస్తోందని ఆయన పేర్కొన్నారు. భక్తుల అభిప్రాయం మేరకు భద్రాద్రి శ్రీ సీతారామ కళ్యాణానికి వెళ్ళ లేకుండానే పవిత్ర తలంబ్రాలను పొందేందుకు తెలంగాణ ఎండోమెంట్స్ శాఖ సహకారంతో తెలంగాణ పోస్టల్ సర్కిల్ ఈ కార్యక్రమం చేపట్టబడుతోందన్నారు. రాష్ట్రంలోని అన్ని పోస్టాఫీసుల ద్వారా భక్తులకు అంత్రాలయ అర్పన, భద్రాచల సీతారామ స్వామి కళ్యాణ తలంబ్రాలులో ఒక ముత్యం. కుంకుము, మిశ్రా, కాజు గింజలు కలిగి వున్న రూ 450లకు, ముత్యాల తలంబ్రాలు ఒక ముత్యం కలిగి ఉన్న రూ 151 చెల్లించాలని ఆయన అన్నారు. భక్తులు అవసరమైన రుసుము చెల్లించి ఏ పోస్టాఫీసులోనైనా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు. శ్రీ సీతా రామచంద్ర కళ్యాణోత్సవం అనంతరం తలంబాలు స్పీడ్ పోస్టు ద్వారా భక్తుల గృహద్వారాలకు పంపిణి చేయబడతాయని వివరించారు.

## పారిశుద్ధ్యం పనులపై ప్రత్యేక దృష్టి



**ఖానాపూర్ మార్చి 05 (జనంసాక్షి):** మండలంలోని గ్రామాలలో పారిశుద్ధ్యం పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎంపీడీవో రమాకాంత్ తెలిపారు. గురువారం సానిటేషన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తర్లాపాడ్, సత్తనపల్లి గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించి నట్లు తెలిపారు. మురికి కాలువలు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులకు ఆదేశించారు. ఎంపీడీవో వెంట ఎంపీఒ రత్నాకర్ రావు ఉన్నారు.

## బాధితుడి వద్దకే వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు



**మహబూబాబాద్ బ్యూరో, మార్చి 05(జనంసాక్షి):**ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా వెంటనే స్పందించి సహాయం చేయడం పోలీస్ శాఖ బాధ్యత అని మరోసారి నిరూపించారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని స్థితిలో ఉన్న బాధితుడి వద్దకే వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఘటన బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బయ్యారం గ్రామానికి చెందిన రాయల సతీష్ అనే వ్యక్తి గాయపడిన కారణంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే బయ్యారం ఎస్.ఐ. తిరుపతి సంఘటన స్థలానికి స్వయంగా వెళ్లి బాధితుడిని పరామర్శించి, అతని నుండి ఫిర్యాదును స్వీకరించారు. బాధితుడి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, న్యాయం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో సంఘటన స్థలంలోనే ఆన్ –సైట్ ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి ఈ కేసును బి ఎం ఎస్ చట్టం ప్రకారం నమోదు చేశారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నా కూడా ప్రజలు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, పోలీసులు ప్రజల భద్రత కోసం మహబూబాబాద్ జిల్లా పోలీసులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని ఈ ఘటన స్పష్టంగా తెలియజేస్తోంది. అవసరమైన సందర్భాల్లో పోలీసులు స్వయంగా ప్రజల వద్దకే వెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారు.ఈ సంఘటన పోలీసులు ప్రజలకు ఎంత దగ్గరగా ఉన్నారో, ప్రజల సమస్యలను ఎంత బాధ్యతగా తీసుకుంటారో చూపించే మంచి ఉదాహరణగా నిలిచింది.

## పవన్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**కాళేశ్వరం , (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో మహాదేవపూర్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పవన్ శర్మ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , శైలజా రామయ్యార్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ దంపతులు మరెన్నో వివాహ వార్షికోత్సవాలు జరుపుకుంటూ ప్రజలకు సేవలు అందించాలని ఈ సందర్భంగా పవన్ శర్మ ఆకాంక్షించారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే దొంతి పరామర్శ



**చెన్నారావుపేట, మార్చి 5 (జనంసాక్షి):** బాధిత కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పరామర్శించారు.మండలంలోని పాపయ్య పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహ్మద్ అమీరొద్దీన్ చిన్న కుమారుడు తాజొద్దీన్ ఇటీవల ప్రమాదానికి గురయ్యాడు. ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అతన్ని పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు దార రంజిత్, కంది శ్వేత క్రిష్ణ చైతన్య రెడ్డి, బోడ వీరా సింగ్, రవి నాయక్, మాజీ సర్పంచ్ మజ్జిగ రాంబాబు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ఉప సర్పంచ్ బండి హరీష్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్, ఆయా గ్రామాల అధ్యక్షులు కొమురయ్య, రవి నాయక్, మాజీ అధ్యక్షులు కంచ ప్రభాకర్, మేడి సంతోష్, కన్నమ్ సందీప్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలను అకస్మాత్తుగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**చిట్యాల,(జనంసాక్షి)** :మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు, అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు , సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## ఆర్కేబీఎల్ ఆధ్వర్యంలో వయోవృద్ధులకు సన్మానం

**బెల్లంపల్లి, మార్చ్ 5, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని మహేశ్వరి భవన్లో హోళీ పండుగను పురస్కరించుకుని ఆర్కేబీఎల్ ఆధ్వర్యంలో రాజస్థానీ సమాజ్ కు చెందిన వయోవృద్ధులను సన్మానించారు. ఈ సందర్భంగా పూల హోళీతో పాటు ఆట పాటల కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజ్ కు చెందిన వయోవృద్ధులు ఆట పాటల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వయోవృద్ధులను సన్మానించిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 29వ వార్డు కౌన్సిలర్ మేడి పున్నం చంద్రు, నాయకులు బీజీ శంకర్ సింగ్, బండారి ప్రవీణ్, రాజస్థానీ సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.



## దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం దిశగా



**బెల్లంపల్లి, మార్చ్ 5, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణం 3వ వార్డులో నెలకొన్న దీర్ఘకాలిక సమస్య పరిష్కారానికి కౌన్సిలర్ బెడ్డల సౌజన్య నడుం బిగించారు. 3వ వార్డు అంబేద్కర్ నగర్, రవీంద్ర నగర్ బస్తీల్లో గత రెండు దశాబ్దాలుగా వీధి దీపాలు లేక అంధకార చీకటిలో జీవనం గడుపుతున్న సమస్యపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. గత 20 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని అంబేద్కర్ నగర్, రవీంద్ర నగర్ వీధుల్లో ఇకపై విద్యుత్ కాంతులు విరజిమ్మడానికి ప్రత్యేక ప్రణాళికలు తయారు చేశారు. సాయంత్రం 6 దాటిందంటే చాలు, ఈ వీధులన్నీ అంధకారంలో కూరుకుపోయి నిర్మానుష్యంగా మారుతుండటంతో, కరెంట్ స్తంభాలు లేక కనీసం వీధి దీపాలు కూడా అమర్చలేని దుస్థితి నెలకొంది. చీకటి పడితే స్థానికులు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి. మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఈ దీర్ఘకాలిక సమస్యకు ముగింపు పలికేందుకు లైన్‌మన్ అహ్మద్ పాషాతో కలిసి ఆ ప్రాంతంలో విస్తృత పర్యటన చేశారు. రవీంద్ర నగర్ మెయిన్ రోడ్డు నుంచి మొదలుపెట్టి అంబేద్కర్ నగర్‌లోని ఇరుకు వీధుల వరకు ప్రతి అంగుళాన్ని వారు కాలినడకన పరిశీలించి, ప్రజల కష్టాలను స్వయంగా చూసి తెలుసుకున్నారు. విద్యుత్ స్తంభాలు లేని చోట తక్షణమే కొత్త స్తంభాలు పాతి, ఎల్ఈడి లైట్లు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న స్తంభాల సంఖ్య చాలా నామమాత్రం. కౌన్సిలర్ సూచనల మేరకు కొత్త స్తంభాల ఏర్పాటుకు సర్వే పూర్తి చేసి నివేదిక సిద్ధం చేస్తున్నాం. త్వరలోనే పనులు మొదలుపెడమని లైన్ మెన్ తెలిపారు. కౌన్సిలర్ స్వయంగా పరిశీలించి ప్రజల సమస్యల పరిష్కారం కోసం నడుం బిగించడంతో బస్తీ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఘన సన్మానం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ లను గురువారం పట్టణంలోని ముస్లిం మైనార్టీ నాయకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ నెల 20న ముస్లింల పవిత్రమైన రంజాన్ పండుగ పురస్కరించుకుని సిఆర్ నగర్ లోని ఈద్గాలో నమాజ్ ప్రార్థన చేయుట కోసం మున్సిపాలిటీ ద్వారా అవసరమగు మౌలిక వసతులు కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జామా మజీద్ అబ్బాసియా, మజీద్ కమిటీ సభ్యులు మొహమ్మద్ హబీబ్, మాజీ కో ఆప్షన్ మహమ్మద్ ఇర్ఫాన్, వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ హఫీజ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ హక్కానీ, మైనార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ సాబీర్ ఖాన్, మైనార్టీ యూత్ నాయకులు మహమ్మద్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## పాతముగ్ధంపురం గ్రామాన్ని చెన్నారావుపేట మండలంలో కొనసాగించాలి

### నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి వినతి



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** పాతముగ్ధంపురం గ్రామాన్ని చెన్నారావుపేట మండలంలో కొనసాగించాలని గ్రామ సర్పంచ్ ననుమాస కరుణాకర్, ఉప సర్పంచ్ అల్వాల శ్రీనివాస్‌లు కోరారు. పాత ముగ్ధంపురం గ్రామం నర్సంపేట మండలంలో కలపడం మూలంగా పరిపాలనపరంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పాత ముగ్ధంపురం గ్రామాన్ని నర్సంపేట మండలం నుండి తొలగించి చెన్నారావుపేట మండలం లో కొనసాగించాలని కోరారు. ఈ మేరకు గురువారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి పాలకవర్గ సభ్యులతో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కట్టూరి లక్ష్మణ చారి, జన్ను రమేష్, మాదాసి అనిత రమేష్, పటాన్ హసీనా బొత్త , నాగ పూరి రాజు, పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**హనుమకొండ ప్రతినిధి మార్చి 5 (జనంసాక్షి)** :హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వీ. రామచంద్రం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల సాధికారత సమాజ అభివృద్ధికి కీలకమని, విద్య, ఆర్థిక స్వావలంబన, సామాజిక చైతన్యం ద్వారా మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంతి ఆచార్యురాలు వి. శోభ మాట్లాడుతూ మహిళా విద్య ప్రాధాన్యతను వివరించారు. ఆధునిక సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, విద్యావంతులైన మహిళలు కుటుంబం అభివృద్ధికి తోడ్పడటమే కాక సమాజానికి మార్గదర్శకులవుతారని తెలిపారు. సన్‌రైస్ హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ స్వాతి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని చెప్పారు. ఆరోగ్య అవగాహన, సరైన జీవనశైలి ద్వారా మహిళలు ఆరోగ్యంగా ఉండటం కుటుంబ సుఖశాంతికి ఆధారం అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థినులు ఆత్మవిశ్వాసం, నైపుణ్యాలు పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో నాయకత్వ పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రెహ్మాన్, విమెన్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలక్ష్మి, అధ్యాపక వర్గం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన



**బచ్చన్నపేట (జనంసాక్షి):** బచ్చన్నపేట మండలం బండనాగారం గ్రామంలోని అంగ న్వాడీ కేంద్రంలో చిన్నారుల కోసం అన్నప్రాసన కార్యక్రమం గురువారం నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఇజ్జగిరి రాములు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు మొదటి అన్నం తినిపించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యకరమైన పెరుగుదల కోసం సమయానికి పోషకాహారం చాలా అవసరమని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, టీకాలు , ఆరోగ్య సేవలను తల్లిదండ్రులు వినియోగించుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రతి తల్లి తన పిల్లలను అంగ న్వాడీ కేంద్రానికి క్రమం తప్పకుండా తీసుకురావాలని కోరారు. అంగన్వాడీ సిబ్బంది చిన్నారుల ఆరోగ్యం, పోషణ , విద్య కోసం చేస్తున్న సేవలను సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్. మానేపల్లి మల్లయ్య, బజూం స్కూల్ హెడ్ మాస్టర్ హేమరాణి అంగన్వాడీ టీచర్లు సుం కోజు రజిత, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అదేవిధంగా నక్క వాన గూడెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతుల వెంకటేష్, ఉపాధ్యాయుడు వెంకటేష్, అంగన్వాడి టీచర్ నాగమణి, తల్లులు. పిల్లలు పాల్గొన్నారు.

### ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

## 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సన్నాహక సమావేశం

**నెరడిగొండ మార్చి 5 (జనంసాక్షి):** మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేయనున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ పై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికిమండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు,జీపీ సెక్రటరీలు హాజరయ్యారు. గురువారం రోజున ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు ఎంపీడీఓ శేఖర్ ప్రత్యేకాధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు అందించే సేవలను మరింత మెరుగుపరచాలని తెలిపారు. అలాగే 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం తాగునీరు మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సర్పంచ్‌లు, జీపీ సెక్రటరీలు పరస్పర సమన్వయంతో పని చేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ సమావేశంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు,గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, జీపీ సెక్రటరీలు పాల్గొన్నారు.



## రైతు, వ్యవసాయ శాస్త్రవేత్తల చర్చ గోష్టి



**బెల్లంపల్లి, , (జనంసాక్షి):** బెల్లంపల్లి మండలం కన్నాల రైతువేదికలో గురువారం ఆత్మ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 40 మంది రైతులకు, వ్యవసాయ శాస్త్రవేత్తలకు వ్యవసాయ శాఖ చర్చ గోష్టి నిర్వహిచారు. ఈకార్యక్రమంలో రైతులు ప్రస్తుతం వ్యవసాయంలో గమనిస్తున్న చీడ పీడలు తెలపగా వాటి నివారణ చర్యల గురించి చర్చించు కున్నారు. రైతులు మామిడిలో ప్రస్తుతం ప్రధాన చీడపీడల సమస్యలు సభ దృష్టికి తీసుకురాగ కేవీకే శాస్త్రవేత్త శ్రవంతి యాజమాన్యం పద్ధతులు వివరించారు. కాసిపేట వ్యవసాయ అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ వివిధ పంటలలో ప్రస్తుతం వచ్చే తెగులు సమస్యలు వాటి నివారణ చర్యలు వివరించారు. కన్నెపల్లి మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ గ్లైసిల్ పత్తి వలన కాలుగే దుష్ప్రభావాలు వివరించారు. వేమనపల్లి వ్యవసాయ అధికారి వీరన్న సహజ వ్యవసాయం గురించి వివరించారు. భీమిని వ్యవసాయ అధికారి యమున ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ వినియోగించుకొనుటకు, ఫర్టిలైజర్ బుకింగ్ గురించి వివరించారు. నెన్నెల వ్యవసాయ అధికారి సృజన ఫార్మర్ రిజిస్ట్రీ గురించి అవగాహన కల్పించారు. తాండూర్ వ్యవసాయ అధికారి సుష్మ పీఎం కిసాన్ పథకం గురించి, విత్తన శుద్ధి గురించి వివరించారు. బెల్లంపల్లి వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ బెల్లంపల్లి సమీకృత వ్యవసాయ విదానాలు వివరించారు. బెల్లంపల్లి ఏడిఏ రాజా నరేందర్ నేల పోషణ, సేంద్రియా కర్భన వృద్ధి, మట్టి పరీక్షల ప్రాముఖ్యత తెలిపారు. జిల్లా వ్యవసాయ అధిఖరి సురేఖ మాట్లాడుతూ రైతులందరు వ్యవసాయ, ఉద్యనశాఖ లోని వివిధ పథకాలను అడిషనల్లీ, సాగులో మెలుకువలకు కేవీకే శాస్త్రవేత్తలను, వ్యవసాయం అధికారులను సంప్రదిస్తూ నాణ్యమైన వ్యవసాయం చేయాలనీ కోరారు.

### ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి

## రూ. 2 లక్షల 50 వేల ఆర్థిక సహాయం



**నెన్నెల మండల్ (జనంసాక్షి):** బెల్లంపల్లిని యోజకవర్గానికి చెందిన మాంచిర్యాల జిల్లా నెన్నెల మండలం నెన్నెల గ్రామానికి చెందిన రుక్మాబాయి జటోత్ (భర్త శంకర్ జటోత్) వైద్య చికిత్స కోసం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2 లక్షల 50 వేల ఆర్థిక సహాయం మంజూరు చేశారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు ఈ అనుమతి పత్రం చెక్కును నెన్నల్ మాజీ సర్పంచ్ తోట సుజాత శ్రీనివాస్ రుక్మాబాయి జటోత్‌కు అందజేశారు. హైదరాబాద్‌లోని నిజామ్స్ వైద్య విజ్ఞాన సంస్థలో చికిత్స పొందేందుకు ఈ ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పుష్కర్ ఘాట్ లను పరిశీలించిన జిల్లా ఎస్పీ కేకన్

- స్నాన ఘట్టాల ఏర్పాటు, ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్ స్థలాల ఏర్పాటు భద్రత పై పరిశీలన



**మంగపేట మార్చి 05 (జనంసాక్షి):** 2027 జూన్ నెలలో రానున్న గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తులకు అవసరమైన భద్రతా ఏర్పాట్లను సమీక్షించేందుకు ములుగు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కేకాన్ సుధీర్ రామనాథ్ గురువారం స్నాన ఘాట్‌లను పరిశీలించారు. మండలంలోని చుంచుపల్లి, పొడుమూరులలో స్నాన ఘాట్‌ల వద్దకు వెళ్లి అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులతో ఎస్పీ సమావేశమై గతంలో జరిగిన జాతరల సమయంలో అమలు చేసిన పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణ, భక్తుల భద్రత, నదీ తీరంలో భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలపై చర్చించారు. గోదావరి పుష్కరాల సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ స్థలాలు, నది వద్ద భద్రతా చర్యలు, భక్తుల రద్దీ నియంత్రణ వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ సూచించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా పుష్కర స్నానాలు చేయడానికి అన్ని శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏటూర్ నాగారం సిఐ శ్రీనివాస్, స్థానిక ఎస్సై టివిఆర్ సూరి తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన వ్యక్తులపై కేసు నమోదు

### బాధితురాలి ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు



**మొగుళ్లపల్లి మార్చి 5 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల గ్రామంలో కులం పేరుతో దూషించిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయ్యింది. బాధితురాలు ఈత ఓదమ్మ ఫిర్యాదు మేరకు భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, మొగుళ్ళపల్లి ఎస్ఐ బోరగాల అశోక్ తో కలిసి బుధవారం విచారణ నిమిత్తం సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ బోరగాల అశోక్ తెలిపిన వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల గ్రామానికి చెందిన ఈత ఓదమ్మ (60) కులం మాల, కాగా ఈనెల 2న గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లగా..అక్కడికి తనతో పాటు ఉపాధి హామీ పనులకు వచ్చిన లింగంపల్లి సునీత అనునామే తనను ఏందే మాల లంజముండ అంటూ అకారముగా బూతులు తిట్టిందని, అయినప్పటికీ నేను తన జోలికి పోకుండా ఈనెల 3న ఉదయాన గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో జరిగిన విషయాన్ని తెలుపుచుండగా..సదరు సునీత , ఆమె భర్త రాయమల్లు అనువారు మళ్లీ ఏందే మాల లంజముండ అంటూ తనను బూతులు తిడుతూ..నకరాలు చేస్తున్నావు ఏందే మాల లంజముండ అంటూ పలుమార్లు కులం పేరుతో దూషిస్తూ..వారి కాళ్ల చెప్పులతో తనను విపరీతంగా కొడుతూ..తనపై దాడి చేయగా..తను పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందని, బుధవారం డీఎస్పీ సంపత్ రావుతో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేసి బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బోరగాల అశోక్ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ 'తప్పెట'

**చెన్నారావుపేట, (జనంసాక్షి):** మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిండ్ల రజిత - రాజుల కుమారుడు మామిండ్ల కార్తీక్ - పావని నూతన వధూవరులను చెన్నారావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, లింగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామిలు గురువారం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల శ్రీనివాస్, మూగల రాజుకుమార్, రాకేష్, కొలగాని రామకృష్ణ, శివమణి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే క్రీడల్లో జిల్లా పరిషత్ పాఠశాల ఏటూరునాగారం విద్యార్థుల ప్రతిభ

### బంగారు పతకం ప్రైజ్ మనీ సాధించిన విద్యార్థులు



**ఏటూరునాగారం, మార్చి 05(జనంసాక్షి):** 8వ స్టేట్ లెవెల్ షాన్ ఖాన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి వసంత విశాల్ సాయి, జునగరి రాకేష్ లు బంగారు పతకాలు సాధించారు. రెండు రోజుల క్రితం ఖమ్మం జిల్లాలో జరిగిన పోటీలలో సీనియర్ విభాగంలో విశాల్ సాయి విజేతగా నిలిచి గోల్డ్ మెడల్ తో పాటు కప్పు మెడల్ మనీ ప్రైస్ సాధించాడు. కాకుండా జూనియర్ విభాగంలో రాకేష్ గోల్డ్ మెడల్ గా సాధించాడు. వీరిని కరాటే మాస్టర్ ఎండి అబ్బు, ఎండి హుస్సేన్ శాలువాలతో సన్మానించారు. విద్యార్థులను ఎంఈఓ కొయ్యడ మల్లయ్య, ప్రధానోపాధ్యాయులు వాసం సాంబశివరావు, పిఈటి పద్మశ్రీ, ఉపాధ్యాయులు సుమన్, రాజన్న, నాగరాజు, రమాదేవి, శ్రవణ్ కుమార్, వెంకటరమణ తదితరులు ప్రశంస పత్రాలు ఇచ్చి సన్మానం చేసి విద్యార్థులను అభినందించారు.

## వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ (వీబీవైపి -2026) జిల్లా స్థాయి పోటీలు



**జనగామ, మార్చి 5 (జనంసాక్షి):** జనగాం పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఫర్ గర్ల్స్‌లో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ (వీబీవైపి-2026) జిల్లా స్థాయి పోటీలు ఘనంగా నిర్వహిం చబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయం చీూా కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ యువత దేశాభివృద్ధి లో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత ను కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. సంధ్య రాణి వహించారు. ముఖ్య అతిథి తన ప్రసంగంలో యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు విద్యార్థుల్లో పెంపొందించడానికి యూత్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా శ్రీ డి.ఎస్. వెంకన్న , డా. కె. వేణుగోపాల్ రావు , శ్రీ వి. ప్రసాద్ రావు పాల్గొని విద్యార్థుల అభిందిచారు. కళాశాల ఎన్నిసెస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి కె.అరుణ కుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవం తంగా నిర్వహిం చబడింది.ఈ కార్యక్రమశీలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జిల్లా స్థాయి విజేతలను అభినందిచడం జరిగింది. విజేతలను రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుంది.

## 108 అంబులెన్స్‌పై ప్రోగ్రాం మేనేజర్ ఆకస్మిక తనిఖీ



**రెబ్బెన, మార్చి 05 (జనంసాక్షి):** రెబ్బెన మండల కేంద్రంలో గురువారం రోజు ఉన్నటువంటి 108 మరియు 102 అత్యవసర సేవల అంబు లెన్స్‌ని 108 ఉమ్మడి జిల్లా ప్రోగాం మేనేజర్ సామ్రాట్ ఆకస్మిక తనిఖీ చేసి అందులో ఉన్నటువంటి మెడికల్ స్టాక్ మరియు మెడికల్ ఎక్విప్మెంట్స్ వర్కింగ్ కండిషన్ రికార్డ్స్ చెక్ చేసి మండల ప్రజలకు అందిస్తున్నటువంటి సేవలు గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా కాల్ వచ్చిన వెంటనే అంబులెన్స్ తొందరగా బయలు దేరాలని సిబ్బందికి తగిన సూచనలు చేయడం జరిగింది. అంతే కాకుం డా వేసవి కాలం రీత్యాపేషెంట్లకు వడ దెబ్బ తగిలే ప్రమాదం ఉన్నం దున ఐస్ ప్యాక్ బాక్స్ లను సమకూర్చుకోవాలని సూచించడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో 108 మెడికల్ టెక్నీషియన్ రామన్న పైలెట్ సంతోష్ పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికి పింఛన్లు విడుదల చేయాలి

- ఉపాధి హామీ పనులు చేసే కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి
- అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి
- ఎంసిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** గ్రామాలలో అర్హులైన వారందరికి పింఛన్లు విడుదల చేసి ఉపాధి హామీ పనులు చేసే కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించి అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంసిపిఐయు ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ నరేందర్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాల నుండి అర్హులైన వికలాంగులు, వితంతువులు, వృద్ధులు, పింఛన్ల కోసం దరఖాస్తులు పెట్టుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు అర్హులైన వారికి పింఛన్లు విడుదల చేయలేదని అర్హులైన వారందరికి పింఛన్లు విడుదల చేయాలన్నారు. అలాగే ఉపాధి హామీ జరిగే గ్రామాలలో కూలీలకు కనీస సౌకర్యాలు లేక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు పని ప్రదేశాల వద్ద కనీస సౌకర్యాలు టెంటు, వాటర్, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ అందించాలని అన్నారు. ఎండలు తీవ్ర స్థాయిలో ఉన్నందున వారికి కనీస సౌకర్యాలు కల్పించాలి డిమాండ్ చేశారు. ఉపాధి డబ్బులు వారానికి ఒకసారి చెల్లించాలని నూతన జాబ్ కార్డులు మంజూరు చేయాలని గ్రామాలలో ఇండ్లు లేని నిరు పేదలకు ఇండ్లు మంజూరు చేయాలన్నారు.స్వచ్ భారత్ ద్వారా మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు నిర్మించుకునే విధంగా చూడాలని గ్రామాల అభివృద్ధి కోసం సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, దోమల మందు పిచికారి చేయించాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష ప్యాడ్లు పంపిణి



**మల్హర్, మార్చి 05 (జనంసాక్షి):** చత్రపతి శివాజీ సేన ఆధ్వర్యంలో మండలం లోని కస్తూర్బా బాలికల పాఠశాలలో మరియు పెద్దతుండ్ల లోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు మరియు పెన్నులను పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా కస్తూర్బా బాలికల పాఠశాలలో మరియు పెద్దతుండ్ల లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉన్నటువంటి మౌలిక సదుపాయాల గురించి మరియు వారి యొక్క విద్యా విధానం గురించి విద్యార్థులతో అడిగి తెలుసుకొని రేపు రాయబోతున్నటువంటి పదవ తరగతి పరీక్షల్లో ఈ మండలంలోని అత్యధిక మార్కులు తెచ్చుకొని ఎవరైతే ఉంటారో వారికి అద్భుతమైన బహుమతిని అందజేయడం జరుగుతుందని చెప్పి చత్రపతి శివాజీ సేన తరపున వారికి మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ సేన మండల కన్వీనర్ అజ్మీర నరేష్, చత్రపతి శివాజీ అభిమాని బండ శ్రీకాంత్ పటేల్, బండారీ శ్యామ్ , ఊరుగొండ సాగర్, బండ సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రోసిడింగ్ అందజేత



**మహాదేవపూర్ (జనంసాక్షి) :** సూరారం గ్రామ సర్పంచ్ మేకల శంకరమ్మ ఉప సర్పంచ్ చల్ల చిన్నన్న పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో మొదటి విడతలో మంజూరైన సూరారం గ్రామానికి చేందిన 18 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ మేకల శంకరమ్మ, ఉప సర్పంచ్ చర్ల చిన్నన్న, వార్డు సభ్యులు ఓడేటి లక్ష్మారెడ్డి, చల్ల మహేష్ రెడ్డి, రవి సాగర్, పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

## సురక్షితంగా గమ్యాన్ని చేరండి



**నూగుర్ వెంకటాపురం మార్చి 5(జనం సాక్షి ):-** తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఎర్రివ్ అలీవ్ "రోడ్డు భద్రత అవగాహన సదస్సు వెంకటాపురం మండలంలోని కాఫెడ్ పాఠశాల ఆవరణలో స్థానిక సర్కిల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏ ఎస్పి మనన్ భట్ ఏటూరునాగారం హాజరయ్యారు. ఈ సందర్బంగా ఏ ఎస్పీ మనన్ భట్ మాట్లాడుతూ కారు డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తగా నడపాలని చూచించారు. ప్రయాణించే ప్రయాణికులను సురక్షితంగా గమ్మ స్థానాలకు చేర్చడం డ్రైవర్ల బాధ్యత అని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నాటకకూడదని ప్రత్యేకంగా హెచ్చరించారు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి బాధితుల వారి కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందని పేర్కొన్నారు ప్రతి వాహనదారుడు బాధ్యత వ్యవహరించి రోడ్డు భద్రత కు సహకరించాలని కోరారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు మొదటి గంటను "గోల్డెన్ అవర్ " ఒక పరిగణిస్తారని ఎఎస్పి మనం బట్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "గుడ్ సమారటన్ " పథకం ద్వారా ప్రమాదంలో గాయపడిన వారికి ఆసుపత్రికి తరలించిన వ్యక్తికి 25 /-వేల రూపాయల నగదు ప్రోత్సాహం అందజేయబడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రశ్న మీడియా ప్రతినిధి హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగింది. యువతలో క్రీడా స్ఫూర్తిని పూర్తిని పెంపొందించేందుకు కార్యక్రమానికి హాజరైన వాలీబాల్ జట్లకు క్రీడా కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సిఐ ముత్యం రమేష్, ఎస్ ఐ కె తిరుపతిరావు, సతీష్ సతీష్, పేరు ఎస్ఐ జి కృష్ణ ప్రసాదు, ఎస్సై జి తిరుపతిరెడ్డి, ఎం సాయి కృష్ణ, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ల అనుమతి లేని టెండర్లను రద్దు చేయాలి



**ములుగు,మార్చి05(జనం సాక్షి):-** తోటి కౌన్సిలర్ల అనుమతి లేని టెండర్లను రద్దు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ కు వినతి పత్రాన్ని అందించిన కౌన్సిలర్లు.ములుగు మున్సిపాలిటీ కార్యాలయంలో గత నెల ఫిబ్రవరి 26న,రూ:15 కోట్లకు కౌన్సిల్ అనుమతి లేకుండా టెండర్ కు పిలవడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ వెంటనే టెండర్ ను రద్దు చేయాలని,ములుగు జిల్లా కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో గురువారం జిల్లా కలెక్టర్ కు మున్సిపల్ కౌన్సిలర్లు ఫిర్యాదు చేశారు.దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.ములుగు మునిసిపాలిటీ లో అభివృద్ధికి వేసే టెండర్లకు కౌన్సిలర్ల నిర్ణయాలను పరిగణలోకి తీసుకోనీ టెండర్ కు పిలుస్తూ,పాత టెండర్ ను రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు సూచిన చేశారని వారన్నారు. మున్సిపల్ లో 60 కోట్ల నిధులు నిల్వ ఉన్నాయని,వాటికి టెండర్లు వివరిస్తున్నారో ఎవరు పాడుతున్నారో తెలియని అయోమయ పరిస్థితిలో ఉందన్నారు. ములుగు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో అభివృద్ధి పనులు చేయాల్సింది ఉన్నప్పటికీ పూర్తిస్థాయి పాలకవర్గం అనుమతులు తీసుకోలేక పోవడంతో అభివృద్ధి కి ఆటంకం వాటిల్లేల మున్సిపాలిటీ పాలకవర్గం వ్యవహరిస్తుందని.వివిధ వార్డుల ప్రజలు మున్సిపాలిటీ అయిందని మురిసి పోయారు. తీర పాలకవర్గం పరిస్థితి చూస్తే ప్రజల ఆశలు నిరాశలే ఎదురయ్యేలా ఉన్నాయని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్వతంత్ర కౌన్సిలర్లు గంద్రకోట వాణి కుమార్,పోరిక రాజు, బిజెపి కౌన్సిలర్ కొత్త సురేందర్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు కోయిల లక్ష్మి, బైకాని సునీత ఓదెలు, రేసోజు పద్మ,వేణుగోపాలచారి,బైకాని అనూష సాగర్,గోనెల భరత్ కుమార్ లు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ శాఖవసతి గృహాల్లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలి

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 05(జనంసాక్షి ):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్లోని సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్ కి కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీస్) ఆధ్వర్యంలోని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీస్) జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖవసతి గృహాల్లో 4వ తరగతి ఉద్యోగుల అక్రమ నియామకాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవలని కోరారు. జిల్లాలోని కొన్ని వసతి గృహాలలో ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా అక్రమ నియామకాలు జరిగినట్టు తమ దృష్టికి వచ్చిందని ఆయా నియామకాల్లో ఎలాంటి నిబందనలు పాటించ కుండ ఎకపక్షంగా వ్యవహరించారని కావున అలాంటి నియామకాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీస్) మస్కే నాగేష్, జిల్లా ఉపాధ్యక్షులు డోంగ్రే మహేశ్వర్, జిల్లా సహాయక కార్యదర్శి గుర్లే మహేష్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల హర్షం

- మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సంబరాలు.



**కేసముద్రం,మార్చి 5, (జనం సాక్షి)** మండల వాస్తవ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాజ్యసభ సభ్యునిగా ఖరారు చేసిన సందర్భంగా మండల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపాలిటీ కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బాణ సంచాలు పేల్చి ఘనంగా సంబరాలు నిర్వహించారు .మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిధుల మంజూరు పై మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు



**మహదేవపూర్ :మార్చి 5 (జనంసాక్షి ).** మహదేవపూర్ మైనార్టీ ప్రజలకు అభివృద్ధి చేయడమే లక్ష్యం పెట్టుకుని మహదేవపూర్ లో ఒక కోటి 40 లక్షల నిధులు మంజూరు చేసిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు మహదేవపూర్ సర్పంచ్ హసినా బాను అక్బర్ ఖాన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 50 లక్షలు. జామా మసీదుకు రూ.10 లక్షలు . మదీనా మజీద్ కు 20 లక్షలు. కలిమ మస్జీదుకు 10 లక్షలు. బట్టి కొట్టు ప్రాంతంలోని మసీదుకు రూ. 15 లక్షలు. కబరస్థాన్ వద్ద సీసీ రోడ్డుతోపాటు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 20 లక్షలు. కాళేశ్వరం మసీదుకు 20 లక్షలు. అన్నారం గ్రామానికి 5 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్ మాట్లాడుతూ. మైనార్టీల అభివృద్ధి కోసం ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నిధులు మంజూరు చేసినందుకు రేపు ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలో సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు కు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించబడుతుందని గ్రామ ప్రజలు మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ హసీనాభాను అక్బర్ ఖాన్ పిలుపు నిచ్చారు.

# గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి



**నల్లబెల్లి, మార్చ్ 05 (జనంసాక్షి):** మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సర్పంచ్ సాపవట్ కవిత దేవునాయక్ గ్రామస్తులతో కలిసి గురువారం నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు వెళ్లడానికి సరైన ప్రయాణ సౌకర్యం లేక పడరాని పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం గ్రామం నుండి పదుల సంఖ్యలో గ్రామస్తులు వివిధ అవసరాల నిమిత్తం నర్సంపేట పట్టణానికి వెళ్లి వస్తుంటారని తెలిపారు. గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి డిపో మేనేజర్ పెద్ద మనసుతో గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇస్లావత్ స్వరూప నెహ్రూజీ, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బానోత్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదింటి వధూవరులకు ఆర్థికంగా చేయూతనిచ్చిన సర్పంచ్



**వరంగల్ ప్రతినిధి, మార్చి5 (జనంసాక్షి):** నిరుపేదలైన వధూవరులకు వివాహం సందర్భంగా ఆర్థిక సహాయం చేస్తామని ఇచ్చిన హామీ మేరకు మండలంలోని మర్రిపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ ద్యాగం సుజాత సుధాకర్ పదివేల 116 రూపాయలు ఆర్థిక సహాయం చేసి అండగా ఉన్నారు. వరంగల్ జిల్లా ,మర్రిపల్లి గ్రామంలో కత్తుల రాజమ్మ - సాంబయ్య కుమార్తె కత్తుల శ్రీజ - గణేష్ యాదవ్ ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులని ఆశీర్వదించినారు ,ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పేదింటి ఆడపిల్ల పెళ్ళికి తాము ఇచ్చిన హామీ మేరకు అవనీ స్కీమ్ 10వేల 116రూ రూపాయలను మర్రిపల్లి గ్రామ సర్పంచ్ ద్యాగం సుజాత సుధాకర్ అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బోయిని రంజిత్,వార్డు సభ్యులు గాజు శివాజీ, కుక్కమూడి రాజేందర్, మహ్మదాపురం-మర్రిపల్లి మాజీ ఎంపీటీసీ సౌడారపు సారంగపాణి,నాయకులు వంగ రమేష్, పొన్నాల మైపాల్,రంపీస మల్లయ్య, కుక్కమూడి చిరంజీవి,అంబీరు శివాజీ, కుక్కమూడి శ్రీను, తలబోయిన సంపత్,రాజు,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ, పాల్గొన్నారు.

# హెచ్‌పివి టీకా.. ఆడబిడ్డల భవిష్యత్తుకు రక్షణ కవచం

- **గర్భాశయ క్యాన్సర్ నివారణ హెచ్‌పివి టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
- **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**ములుగు బ్యూరో,మార్చి05(జనం సాక్షి):** హెచ్ పి వి టీకా –ఆడబిడ్డల భవిష్యత్తుకు రక్షణ కవచమని, గర్భాశయ క్యాన్సర్ నివారణ హెచ్ పి వి టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తన ఛాంబర్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్, ఏరియా హాస్పిటల్ ఏటూరునాగారం సూపరిండెంట్ డాక్టర్ సురేష్ కుమార్ లతో, గర్భాశయ క్యాన్సర్ నివారణకు హ్యూమన్ పాపిలోమస్ వైరస్ వ్యాక్సిన్ నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, గర్భాశయ క్యాన్సర్ నివారణకు "హ్యూమన్ పాపిలొమా వైరస్ వాక్సిన్" ఒక మంచి అవకాశం అని, హెచ్. పి. వి టీకా –ఆడబిడ్డల భవిష్యత్తుకు రక్షణ కవచమని ,ఈ టీకా గర్భాశయ క్యాన్సర్ ను దూరం చేయవచ్చునని తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ నివారణ హెచ్పీవీ కార్యక్రమాన్ని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ములుగు నందు ఈ నెల 8వ తేదీ నుండి ప్రారంభిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ 14సంవత్సరాలు అనగా సంవత్సరాలు 1 ఫిబ్రవరి 2011 నుండి 28 ఫిబ్రవరి 2012 సంవత్సరాలలో పుట్టిన తేదీ బాలికలు అర్హులని,ములుగు జిల్లాలో 3127 బాలికలు ఉన్నారని,సింగిల్ డోస్ టికా అని, బాలికలు వ్యాక్సినేషన్ కేంద్రానికి వచ్చేటప్పుడు ఐడి ప్రూఫ్ నిమిత్తం ఆధార్ కార్డు గాని బర్త్ సర్టిఫికేట్ గాని స్కూల్ అపార్ ఐడి కార్డు గాని తీసుకొని రావాలని దీనితోపాటు బాలికల తల్లిదండ్రుల అనుమతి ఉండాలని అల్పాహారము చేసి రావాలని వివరించారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వి.చంద్రశేఖర్ , ఏరియా హాస్పిటల్ ఏటూర్ నాగారం సూపరిండెంట్ డాక్టర్ సురేష్ కుమార్,ఎం అండ్ హెచ్ ఎన్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీకాంత్,రాయిని గూడెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగ అనేష్,తదితరులు పాల్గొన్నారు.



## కేసముద్రం మండల ప్రెస్ క్లబ్ ఎన్నిక

**కేసముద్రం, మార్చ్ 5 (జనం సాక్షి)** :మండలంలో పనిచేస్తున్న పత్రిక విలేకరులు కలిసి నూతన ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేసుకున్నారు.అధ్యక్షుడిగా వార్త దినపత్రికలో పనిచేస్తున్న సీనియర్ రిపోర్టర్ ఎసల్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా పీపుల్స్ డైరీ పత్రికలో పనిచేస్తున్న గందసిరి యాకాంబ్రం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎసల్ల సత్యనారాయణ మాట్లాడుతూ నిస్వార్థంతో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా పనిచేస్తున్న కలం మిత్రుల సమస్యలు పరిష్కరించడానికి ముందుంటానని, అధికారులు,ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పాత్రికేయ మిత్రుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.ఇన్ని సంవత్సరాలుగా లేని ప్రెస్ క్లబ్ నిర్మాణంలో సహకరించిన ప్రతి ఒక్క పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కూన శ్రీను,గాజుల రవి,జన్ను శ్రీను,తాడూరి ఉమేష్,మిట్టగడుపుల మహేందర్,మంద విక్రమ్,కందుకూరి రాజు చారి, చంద్రగిరి వంశీకృష్ణ,కాసు సతీష్,చలమల్ల కృష్ణ(బాల), చలమల్ల కిరణ్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**నిర్మల్ బ్యూరో, మార్చ్ 05 (జనంసాక్షి)** జిల్లాలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే లక్ష్యంతో అమలవుతున్న '99 రోజుల ప్రత్యేక ప్రణాళిక' క్షేత్రస్థాయి అమలును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వయంగా పర్యవేక్షించారు. ఇందులో భాగంగా గురువారం తెల్లవారుజామునే స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) ఆమె ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలకు చేరుకున్న కలెక్టర్, విద్యార్థులతో కలిసి ఉదయపు అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఐనవోలు తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**



**హనుమకొండ ప్రతినిధి మార్చి 5 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలోని తహసీల్దార్ మరియు ఎంపీడీవో కార్యాలయాలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడి అధికారులు, సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. అనంతరం రికార్డు రూమును పరిశీలించి భూ భారతి దరఖాస్తులు, సాదా బైనామా కేసుల వివరాలను తహసీల్దార్ విక్రమ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సంబంధించిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం సమీపంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసి ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) అమలుపై సమీక్షించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఉపాధి పనులు, సిబ్బంది పనితీరుపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయానికి అదనపు గదుల నిర్మాణం అవసరమని ఎంపీడీవో నర్మద కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అందుకు సంబంధించిన అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

## చీకటి ఒప్పందాల నాయకులను సస్పెండ్ చేయాలి

**మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి కారణమయ్యారు**

**కాకిరాల, కిశోర్ రెడ్డి ల తీరుపై డాక్టర్ సోమేశ్వరరావు ధ్వజం**



**తొర్రూరు, మార్చి 5 ( జనం సాక్షి ):** కాంగ్రెస్ లో కొనసాగుతున్నట్లు నటిస్తూ బీఆర్ఎస్ పార్టీతో చీకటి స్నేహం చేస్తున్న నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు డిమాండ్ చేశారు. డివిజన్ కేంద్రంలోని డాక్టర్ సోమేశ్వరరావు నివాసంలో గురువారం కాంగ్రెస్ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో బరిలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు వారి ఓటమికి గల కారణాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ సోమేశ్వర రావు మాట్లాడుతూ తొర్రూరు మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులుగా బరిలో నిలిచి శక్తి వంచన లేకుండా పోరాడామని, ఇరువురు పార్టీ ద్రోహులు బీ ఆర్ ఎస్ తో కుమ్మక్కై పార్టీ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీ పీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిలు దృష్టి సారించడంతో నియోజకవర్గంలో ఎలాంటి భూ, ఇసుక, పోలీస్ సెటిల్మెంట్లు, ఇతర దందాలు జరగడంలేదన్నారు. దందాలకు, అక్రమ వసూళ్లకు, సెటిల్మెంట్లకు కేరాఫ్ గా నిలిచే ఇరువురు నాయకులకు అది మింగుడు పడలేదన్నారు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాగైనా కాంగ్రెస్ పార్టీని బలహీనపరిస్తేనే తమకు అడ్డు ఉండదని భావించి ప్రతిపక్షంతో చేతులు కలిపి ఎన్నికల్లో అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారని స్పష్టం చేశారు. ముమ్మాటికీ కాకిరాల హరిప్రసాద్, రామ సహాయం కిషోర్ రెడ్డిలది ద్రోహ చరిత్ర అని, అడుగడుగునా వెన్నుపోట్లు.. అనుక్షణం అబద్ధాలు.. వారి రాజకీయ ప్రస్థానమే ద్రోహాల పుట్ట అని దుయ్యబట్టారు. ద్రోహ బుద్ధి అనేది వారి డీఎన్ఏలోనే ఉందన్నారు. బీ ఆర్ ఎస్ కు కొమ్ముకాస్తూ, కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కుట్రలు చేసినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయన్నారు.తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో తొమ్మిది స్థానాల్లో, పంచాయతీ ఎన్నికల్లో 7 స్థానాల్లో పార్టీ అభ్యర్థుల ఓటమికి కాకిరాల, కిషోర్ రెడ్డి లే కారణమన్నారు.వారికి బాధ్యత అప్పగించిన వార్డుల్లో, ఇతర వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించారన్నారు. వారి తీరు వల్ల పార్టీకి జరుగుతున్న నష్టం పై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలకు వివరించామన్నారు. పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను సర్పంచులుగా నిలిపి గెలిపించారని, వారిని కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులుగా చూపించే ప్రయత్నం చేశారన్నారు. మున్సిపల్ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కారణమైన రామ సహాయం కిషోర్ రెడ్డి, కాకిరాల హరిప్రసాద్ లను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు.దీనిపై కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు.

## మెరుగైన వైద్య చికిత్స అందించాలి

పేషంట్లకి అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు వివిధ రకాల టెస్టులను ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయాలన్నారు. గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు హెల్త్ ప్రొఫైల్ చెక్ చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వైద్యులు, సిబ్బంది అందరూ అంకితభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నిర్మాణంలో ఉన్న అదనపు గదుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్.చంద్రశేఖర్,డాక్టర్స్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం కోటపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న ఆదనపు తరగతి గదులు, భోజనశాల, వంటశాలల నిర్మాణ పనులు, మధ్యాహ్నం భోజన పథకం అమలును మండల తహసిల్దార్ రాఘవేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత, తరగతిగదులు, భోజనశాలను పరిశీలించారు.

## పట్టణ వాసులకు మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించాలి

తీసుకురావాలని వివరించారు.ప్రతిరోజు సమయానికి త్రాగునీరు సరఫరా చేయాలని తెలిపారు.అవసరమైన చోట డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మిస్తూ అవసరమైన వాటికి మరమ్మతులు చేయాలని తెలిపారు. డ్రైనేజీలలో తీసిన పూడికల చెత్తను ఎప్పటికప్పుడు తీసివేయాలని తెలిపారు.ఈ వార్డు పర్యటనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్,తహసిల్దార్ రాజు, వార్డు కౌన్సిలర్ నాందేడపు అన్నపూర్ణ,ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపేటలో సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు

**సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్**



**ములుగు/ వెంకటాపూర్, మార్చి 5(జనం సాక్షి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామ సమగ్రాభి వృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేసినట్లు గ్రామ సర్పంచ్ బొమ్మ కంటి వంశవతి రమేష్ దంపతులు అన్నారు. గురువారం గ్రామ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై పలు తీర్మానాలను చేశారు.వేసవి సమీపించడంతో మంచినీటి ఎద్దడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు,విద్యుత్ లైట్లు, గ్రామంలో పరిసరాల పరిశుభ్రత,చెత్తాచెదారాన్ని నిరంతరం డంపింగ్ యార్డ్ కు తరలించడం,సైడ్ డ్రైనేజీలలో మురుగునీరు నిల్వ ఉండకుండా చూడడం, గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీల నిర్మాణంతో పాటు,ఉపాధి హామీ పథకం ద్వారా నిరుపేద ప్రజలకు జీవనోపాధి కల్పించడం లాంటి పనులను చేపట్టడం, గ్రామాన్ని సుందరీకరణ చేసి మరో గంగాదేవిపల్లి గ్రామంగా ముల్కలపల్లి గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామసభ దృష్టి సాధించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కొండ తిరుపతి,వార్డు సభ్యులు కడివెండి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.